# క్యాజువల్

నా ఫ్రెండ్ మురళీ.... వాళ్ళ నియోజకవర్గపు ఎమ్మెల్యే- మేము నివసించే ఈ డిస్ట్రిక్‌లోనే ఉంటున్నాడు. ఆ విషయం మురళీకి తెలుసు.

అసెంబ్లీ ఎలక్షన్లు.... అయిపోయి అప్పటికి రెండునెలలు అయిపోవస్తుంది. మా మురళీ వాళ్ళ ఊరికి.... 'సంపులు' (నల్లి) కావాలట .... వారం రోజుల ముందే వాళ్ళ ఊరి.... యువజన సంఘపు ప్రెసిడెంట్.... వచ్చి ఆ ఎమ్మెల్యేతో మాట్లాడి వెళ్ళాడు. ఆ వాళ్లతో అప్పుడు మురళీకూడా ఉన్నాడు. వాళ్ళు వెళుతూ.... 'మురళీ నీవు మళ్ళీ మన ఊరు వచ్చే ముందు.. అన్ని విషయాలు తెల్సుకొనిరా' అని చెప్పారు.

అందుకే ఈ రోజు మురళీ.... నన్ను ఉదయాన్నే బయల్దేరదీశాడు. 'సరే'నని మురళీవెంట నేనూ వెళ్ళాను. చాలా పెద్ద యిల్లు.... పోర్టికోలో కారు ఆగివుంది. టైమ్ బహుశా 'ఎనిమిది' అవుతుందేమో! మేము వెళ్ళేసరికి ఎమ్మెల్యే గారు (అద్దరు ధరించి) ఆనాటి దినపత్రిక చూస్తున్నారు.

"నమస్కారమండి" మురళీ రెండు చేతులూ జోడించాడు.

"నమస్కారం.... బాబూ మీది.... బెగ్గాసాగర్ కదూ!" చేతులు జోడిస్తూ చెప్పాడు. మురళీ.... మెలికలు తిరిగిపోయాడు- అంత పెద్దవాడు తనని గుర్తుపట్టినందుకు.

"ఆ.... అవున్సార్.... మాది బెగ్గాసాగరే.... మొన్న వచ్చాము కద్సార్.... మీరు తర్వాత విషయం తేల్చి చెపుతానన్నారు."

"ఆ.... అవును బాబు.... రండి కూర్చోండి.... అవును బాబు ... మొన్న జడ్.పి. చేర్మన్‌తో మాట్లాడినాను.... ఇప్పుడు బడ్జెట్ లేదట.... కంట్రిబ్యూషన్ ఉంటుంది. కాని ముందు మనం కొంత 'పే' చేయాలి!.... విన్ననే.... మీ ప్రక్క ఊరు .... గ్రిబహింపట్నం వాళ్ళ కుమ్మరివాడకు కరెంటు లేదంటే.... పోయి నేనే.... కరెంట్‌స్టేషన్ వాళ్ళకి చెప్పివచ్చిన.... రేపు హైదరాబాద్ వెళ్ళాలి.... ముఖ్యమంత్రినుండి ఇదుగో.... ఈ రోజే లెటర్ వచ్చింది" చెపుతున్నాడాయన.

మా వాడి సంగతి చెప్పాల్సిన అవ

రామశంకర్

సరం లేదు....ఒళ్ళంతా కళ్ళుచేసుకుని... చెవుల్ని రిక్కించి.... ముఖమంతా నవ్వుల్ని పులుముకుని.... తలని అటూ ఇటూ ఊపుతూ .... ఆయన చెప్పే ప్రతిది....తన్మయత్వంతో వింటున్నాడు.

నాకు కొస్త ఆశ్చర్యంగానే ఉంది– ఈ రోజుల్లో ఎమ్మెల్యే.... ఎవడూ.... ఇంత బాగా మాట్లాడడు. ఇతను.... మేము 'బచ్చా'గాళ్ళమని తెలిస్ కూడా.... మాట్లాడుతున్నాడంటే ఫరవాలేదు–వీళ్ళకి మంచి ఎమ్మెల్లే దొరికాడు అనుకున్నాను.

"బాబూ.... నాకు నిజంగా.... మీ ఊరిపై చాలా అభిమానం ఉంది....ఎలాగైనా.... సరే విత్అవుట్ కంట్రిబ్యూషన్‌తో.. మీ ఊరికి తప్పకుండా.. వాటర్ టాంక్ కట్టించి మీకు నల్లాలు వచ్చే ఏర్పాటు చేస్తాను. నేను ఎమ్మెల్లే అయింతర్వాత ముందు పట్టింది మీపనే. మీ పని అయినతర్వాతే.... మరేదైనా."

"మీ దయ .... మా ఊరి మీద మీకున్న అభిమానానికి కృతజ్ఞతలు చెప్పాలంటే నోటమాట రావటంలేదు"– నిజంగానే మా మురళి నోటమాట రావటంలేదు.

"దయ– ఏముంది బాబు, ఇంతకు ముందు ఎమ్మెల్యేలు.... ఎవరూ ఏ పని చేయలేదు. కనీసం నేనైనా.... చేయాల కదా!.... బాబు మరి మీరు ఓ పని చేయ కూడదా! ప్రభుత్వం మనకు ఐదులక్షలు ఇస్తరు.... మనం ముందుగా.... ఓ అరవై వెయ్యివేలు జమచేసి.... ప్రభుత్వానికి చూపాలి."

"సరే.... సార్.... మా వాళ్ళతో మాట్లాడుదాం."

"నేను కూడా....మీ ఊరికి వచ్చి.... అందరితో మాట్లాడినంకనే.... చందాలు వసూలు చేద్దాం. ఏమైందయా మీ ఊరి గట్టిగనే ఉంది.... ఇయ్యరా! గడిపకి ఓ రెండు వందలు.... మొత్తం వసూలు చేసి.... ఏకైనాసరే. పని మాత్రం జరిపించాలి."

"అలాగే సార్ ... మీరు ఓ సారి మా వూరు దయచేయండి. మా వూరంతా మీరంటె బాగా అభిమానమున్నది.... మరి వస్తాం సార్!"

"ఆగుబాబు టీ' తాగివెళ్ళరుగాని.... ఒరేయ్ రెండు టీలు తీసుకురా" ఇంట్లోకి కేకేశాడు. ఎమ్మెల్లే–"వద్దుసార్. ప్లీజ్" మా వాడు ఏ మబ్బుల్లోనో తేలిపోతున్నాడు. 'టీ'లు తాగి బయల్దేరాము– మా మురళి మనసంతా ఆనందంతో నిండిఉంది – "నిజంగా నేనటంటే– మా వూరంటే– ఎంత అభిమానం. పై.... నిజంగా.... సార్ చాలా మంచివాడు. ఇతడు మా ఎమ్మెల్లే అవడం మా

అదృష్టం—" మురళీ చెబుతున్నాడు. మేము చాలా దూరం వచ్చాము. సడెన్‌గా నా పుస్తకమొకటి ఎమ్మెల్లే దగ్గర మర్చిపోయానన్న 'విషయం గుర్తొచ్చింది- వెంటనే వెనక్కి తిరిగాము.

'ఎమ్మెల్లే ఇంటిముందు.... .చాలా మంది ఉన్నారు. లోపలికెళ్ళాము. ఎవరితోనో మాట్లాడుతున్నాడు. తలుపు దగ్గిరే ఆగి వింటున్నాం.

"మీది. గ్రహింపట్నం కదు.... నాకు మీ ఊరికి ఎంతో చేయాలనే ఉందయ్యా. ఇప్పుడు ప్రభుత్వం కోటా అయిపోయింది .... చందాలు వసూలు చేయండి.... బోర్‌వెల్స్ వేయించుదాం.. 'కాఫీ' తాగివెళ్ళండి"- మాటలు వింటూ మురళీ మొహం చూశాను- రక్తంలేనట్టు ముఖం అంతా పాలిపోయిఉంది,

"చూడు మురళీ... రాజకీయ నాయకులకి అలాంటి మాటలు రాజకీయంతో పెట్టిన విద్య .... వారిక్కి మీలాంటి వాళ్ళంతా కాజువల్" చెప్పాను - వెంటనే వెనక్కి తిరిగాడు మురళీ— పాపం మురళీ.


